# గాడిద అంతరాత్మ

అదేపనిగా

తదేక ధ్యానంలో

బూడిదరంగు

గాడిద పిల్ల!

చిందులు వేసే దీనికి

ఎందుకు ఇన్ని ఆలోచనలు?

ఏ భారమూ లేని ఈ వయసులో

గాభరా పడిపోయింది తల్లి.

పాలుతాగవచ్చిన పసిదాన్ని

నిలిపి నీతులు చెప్పింది-

"అలోచన పనికి రాదు మన జాతికి

కాలో చేయో విరిగే వరకు చేయాలి చాకిరీ

చేలోపడి మేస్తున్నది చెడిపోయింది

నీలాగే అది నిత్యమూ ధ్యానించేది

జ్ఞానోదయమైనది

ఓనామాలు తెలియకున్నా ఓంర్డ్ర పెడుతుంది"

కడుపు నింపుకొని-

"కడు విచిత్రం బ్రతుకు"

పొడవుగా నిట్టూర్చింది!

పడమట పొద్దువాలింది.

13.12.94